క్లుప్తంగా

ప్రభుత్వం విఫలమైంది
–మాజీ మంత్రి జోగి రమేష్

ఇబ్రహీంపట్నం: వరద ప్రవాహం గురించి ప్రజలు అప్రమత్తం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో కృష్ణానది వరద ముంపు ప్రాంతాల్లో ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇంతటి విపత్తుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత అన్ని విధాలుగా నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని కోరారు. ఇకనైనా అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కోరారు.

వరద బాధితులకు భోజనం పంపిణీ

తిరువూరు: వర్షాలు, వరద కారణంగా పట్టణంలోని పల్లపు ప్రాంతాలు జలమయమై నిరాశ్రయులైన పేదలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు, భోజన సదుపాయం కల్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆశ్రయం పొందిన కుటుంబాలకు తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సభ్యులు నాగుబండి శ్యామ్‌సుందర్, చింతల వెంకటరెడ్డి, సంకురాత్రి జనార్ధనరావు, అడుసుమల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొమ్మినేని రాజేష్‌ఖన్నా, గంజా కృష్ణమోహన్, నాగుబండి ప్రకాశరావు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలే మేలు

తిరువూరు: వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలను పూజించాలని తిరువూరు తహసీల్దారు కె.లక్ష్మి సూచించారు. కార్యాలయంలో సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితికి మట్టి ప్రతిమల వినియోగం ఆవశ్యకత తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు నీటిలో కరగకపోవడంతో జలచరాలకు హాని చేకూరుస్తాయని తెలిపారు. వాటికి వేసిన రంగులు కూడా పర్యావరణానికి నష్టం చేకూరుస్తాయని తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, జనవిజ్ఞాన వేదిక సభ్యులు హరికృష్ణ, రాంప్రదీప్, పాపారావు, సుధాకర్, రమేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

అనుమతి పొందాలి...

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ముందుగా అనుమతి తీసుకోవాలని పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు తెలిపారు. చవితి పందిళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ఆన్‌లైన్లో రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్నవారికి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అనుమతి ఇస్తామన్నారు.

పంటలకు సస్యరక్షణ చేపట్టాలి

తిరువూరు: భారీ వర్షాలకు నీట మునిగిన వరి, పత్తి చేలకు సస్యరక్షణ చర్యలతో నష్టాన్ని నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి పద్మ రైతులకు సూచించారు. మండలంలోని కాకర్లలో వరి, పత్తి పొలాలను సోమవారం పరిశీలించిన ఆమె రైతులకు సూచనలిచ్చారు. నీట మునిగిన పొలాల్లో అధికంగా ఉన్న నీటిని బయటకు పోయే విధంగా చూడాలని, వరి పిలకదశలో ఉన్నందున ఎకరాకు అదనంగా 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేయాలని సూచించారు. వరి పైరులో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున వరద నీటిని తొలగించిన తర్వాత మళ్లీ నీరు పెట్టాలని, తెగులు ఉన్న పైర్లలో నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని తెలిపారు. వరిలో పాముపొడ తెగులు ఆశిస్తే నివారణకు లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల హెక్సకోనజోల్ 5శాతం వేయాలని పేర్కొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పునరుద్ధరణ

జి.కొండూరు: మండల పరిధిలోని వెంకటాపురం వాగు ఉధృతికి ముంపునకు గురై ధ్వంసమైన కుంటముక్కల 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పునరుద్ధరించారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. రెండు రోజులపాటు 200 మంది కార్మికులతో యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసినట్లు విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్ రామ్మోహన్‌రావు వివరించారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం

మైలవరం: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. రెడ్డిగూడెం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు వాగుల్లోనికి కొట్టుకొచ్చిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు. పెద్ద ఎత్తున వచ్చిన వరదలకు నాణ్యమైన ఇసుక వాగుల్లో మేటలు వేసింది. దీనిని గమనించిన కొంత మంది వ్యక్తులు ట్రాక్టర్లు ఏర్పాటు చేసి తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం 9 ఇంజన్లు, 7 ట్రక్కులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి. మోహనరావు తెలిపారు.

వరద బాధితులకు అన్నదానం

ఇబ్రహీంపట్నం: లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఆధ్వర్యంలో ఇన్‌కెమ్ ల్యాబ్స్ డైరెక్టర్ ఎ.సురేష్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ట్రక్ టెర్మినల్ వరద సహాయక శిబిరంలో అన్నదానం నిర్వహించారు. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు సూచనల మేరకు క్లబ్ తరఫున 500 మందికి అన్నదానం చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి తెలిపారు. చైర్‌పర్సన్లు బి.కృష్ణారెడ్డి, చనుమోలు వెంకటేశ్వరరావు, ఎ.నాగిరెడ్డి, మురళీ, రాంబాబు, వీఆర్వో రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోటెత్తిన వరద

- వరదతో అస్తవ్యస్తమైన జనజీవనం
- జాతీయ రహదారికి చేరిన బాధితులు
- అధికారుల సహాయక చర్యలు శూన్యం
- పడవల్లో బాధితుల వద్ద నగదు వసూళ్లు
- సహాయక శిబిరాల్లో సదుపాయాలు నిల్


కవులూరులో పోలవరం కుడికాల్వకు కొనసాగుతున్న బుడమేరు వరద ప్రవాహం

ఇబ్రహీంపట్నం: కృష్ణానదికి వరద పోటెత్తడంతో నదీపరివాహక ప్రాంత గ్రామాలు నీటి ముంపునకు గురయ్యాయి. నదీ పరివాహక ప్రాంత గ్రామాలైన ఇబ్రహీంపట్నం, ఫెర్రీ, జూపూడి, కిలేశపురం, మూలపాడు, కొటికలపూడి, దాములూరు గ్రామాల్లోకి వరదనీరు వచ్చి చేరింది. అప్పటి నుంచి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడం ప్రారంభించారు. సోమవారం ఉదయానికి గ్రామాల్లోకి చేరిన వరద ప్రవాహం 65వ నెంబర్ జాతీయ రహదారిని సైతం దాటింది. హైవేకి ఇరువైపుల గ్రామాలు నీటిముంపునకు గురికావడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. అక్కడక్కడ ఖాళీగా ఉన్న జాతీయ రహదారిపైకి సామగ్రి తరలించి పాడిగేదలు సైతం రహదారిపైన కట్టేసుకున్నారు. గత 70 ఏళ్లలో రాని వరద ఇప్పుడు వచ్చిందని పెద్దలు చెబుతున్నారు. ఇబ్రహీంట్నం రింగ్ సెంటర్ వరకు వరదనీరు చేరడంతో ప్రజలు పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. తాత్కాలిక టెంట్లు వేసుకుని కాలం వెల్లదీశారు. గతంలో ఎన్నడూ చూడనటువంటి వరద ప్రభావం మండలాన్ని చుట్టేసింది. వరద బీభత్సంతో జనజీవనం అతలాకుతలమైంది. ఇంత జరుగుతున్నా అధికారుల స్పందన అంతంతమాత్రంగా ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫెర్రీ గ్రామం నీటిముంపునకు గురికావడంతో పట్టించునే నాథుడు లేకుండా పోయాడు. రోడ్లపై సుమారు 7 అడుగల మేర వరదనీరు ప్రవహించడంతో బయటవారు లోపలకు వెళ్లే పరిస్థితిలేదు. గ్రామంలో ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేదు. కనీసం ఆహారం, తాగునీరు అందించే అధికారులు కరువయ్యారు. లోతట్టు ప్రాంత ప్రజలను సహాయక శిబిరాలకు తరలించి చేతులు దులుపుకున్నారు.

సహాయక శిబిరాల్లో సదుపాయాలు నిల్...

ఫెర్రీ, పుష్కరనగర్, ఇసుకరేవు, ఆంజనేయకాలనీ తదితర గ్రామాల నుంచి వరద బాధితులను సహాయక శిబిరాలకు తరలించారు. శిబిరాల్లో సమయానికి టిఫిన్, భోజనం అందుబాటులో లేక ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చినలంక, పెదలంక గ్రామాల ప్రజలను సమయానికి శిబిరాలకు చేర్చకపోవడంతో ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ గడిపారు. గుంటూరు జిల్లా నుంచి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కొందరిని హెలికాప్టర్, మరి కొందరిని మరపడవల ద్వారా సహాయక శిబిరాలకు చేర్చారు. ట్రక్ టెర్మినల్ శిబిరంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది.

బుడమేరు చరిత్రలో చీకటి అధ్యాయం

జి.కొండూరు: రెండురోజులపాటు కురిసిన వర్షానికి బుడమేరు చరిత్రలో మునుపెన్నడూ చూడని వరద ప్రవాహంతో జనజీవనం స్తంభించిపోయింది. ఆగస్టు 30, 31వ తేదీల్లో కురిసిన భారీ వర్షానికి తిరువూరు, ఎ.కొండూరు మండలాల నుంచి కోతులవాగు, జి.కొండూరు నుంచి పులివాగు వరద ప్రవాహం వచ్చి బుడమేరులో కలవడంతో బుడమేరు సముద్రాన్ని తలపించింది. ఆగస్టు 31వ తేదీన మధ్యాహ్నం సమయానికి అన్ని వాగులు, వంకలు పొంగి జి.కొండూరు మండల పరిధి కవులూరు బుడమేరు హెడ్ రెగ్యులేటర్ వరకు 30 వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు హెడ్ రెగ్యులేటర్ 11 లాకులను ఎత్తివేశారు. హెడ్ రెగ్యులేటర్‌కు పై భాగంలో 40 కిలోమీటర్ల మేర ఉన్న ఈ బుడమేరు నుంచి వచ్చే ప్రవాహం పోలవరం కుడికాల్వకు సైతం 10 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం మళ్లింది. ఈ హెడ్ రెగ్యులేటర్ లాకులు ఎత్తిన తర్వాత దిగువ భాగంలో ఎనికేపాడు వరకు ఉన్న 36 కిలోమీటర్ల బుడమేరు ఆక్రమణల చెరలో ఉండడంతో వరద ప్రవాహం వెళ్లేందుకు వీలులేక విజయవాడరూరల్ మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలో జలమయమయ్యాయి.

30కి పైగా చెరువులకు గండ్లు...

ఒక పక్కన బుడమేరు వరద ప్రవాహంతో ఉప్పెనలా వస్తుంటే ఆగస్టు 31న శనివారం రాత్రి సమయంలో జి.కొండూరు మండల పరిధి వెల్లటూరు, చిన్ననందిగామ, కుంటముక్కల చెరువులతో పాటు మైలవరం, ఎ కొండూరు, తిరువూరు మండలాల పరిధిలో 30కి పైగా చెరువులకు గండ్లు పడి వరద ప్రవాహం ఉధృతి మరింత పెరిగింది. ఈ వరద ఎక్కువ కావడంతో బుడమేరుకు పలు చోట్లు గండ్లు పడడంతో పాటు పోలవరం కుడి కాల్వకు కవులూరు శివారులో భారీగా గండి పడి కృష్ణానదిలో కలవాల్సిన వరదనీరు విజయవాడరూరల్ మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాల మీదకు వెళ్లింది.

పడవలతో బాధితుల నిలువు దోపిడి....

ఫెర్రీ ప్రాంతం పూర్తిగా నీటిముంపునకు గురికావడంతో బయటకు వచ్చేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారులు పడవలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులు అందినకాడికి దోచుకున్నారు. ఒక వ్యక్తిని రింగ్ సెంటర్‌కు తీసుకొచ్చిన, ఫెర్రీకి తరలించిన రూ.1000 నుంచి రూ.5వేలు వరకు ముక్కుపిండి వసూలు చేశారు. బాధితుల అవసరాన్ని డిమాండ్‌గా చేసుకుని నగదు దోచుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఉచిత పడవల ఏర్పాటు చేయకపోవడంతో బాధితులతో పాటు సీఐటీయూ నేతలు ఎం.మహేష్, ఏ.విఠల్, బాషా తదితరులు ఆందోళన చేశారు. బాధితులను ఉచిత పడవల్లో తరలించాలని డిమాండ్ చేశారు.

ఊహించని పెను విధ్వంసం

బుడమేరు, పులివాగుతో పాటు పలు వాగుల నుంచి వచ్చిన వరద ప్రవాహం మైలవరం నియోజకవర్గంలో పెను విధ్వంసమే సృష్టించింది. రహదారులు, ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు దెబ్బతినగా చెరువులకు గండ్లు పడి నీరు మొత్తం దిగువకు వెళ్లిపోయింది. మైలవరం , జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లో పలు చోట్లు రోడ్లు పూర్తిగా దెబ్బతిని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు నిత్యవసరాలకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆగస్టు 30న మొదలైన వర్షం 31 వరకు రెండు రోజులు ఎడతెరిపిలేకుండా కురవడంతో పాటు వరద ప్రవాహం ఆదివారం వరకు కూడా కొనసాగుతుండడంతో నియోజకవర్గ ప్రజలకు విజయవాడతో సంబంధాలు తెగిపోయాయి. రాకపోకలకు వీలు లేకపోవడంతో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు, కూరగాయలు కొరత ఏర్పడి నరకయాతన అనుభవిస్తున్నారు. వరద ప్రభావానికి వరి, పత్తి, కూరగాయ పంటలు, ఉద్యానవన పంటలు నీట మునిగి తీవ్రంగా దెబ్బతినిపోయాయి. మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలో వరి 15 వేల ఎకరాలు, పత్తి 20 వేల ఎకరాలకు పైగా నీట మునిగి నష్టపోయినట్లు తెలుస్తుంది. ఇంకా పలుచోట్లు వరిపైరు నీటి మంపులోనే ఉండడంతో రైతులు ఆశలు వదిలేసుకున్నారు.

నూజివీడు: నూజివీడు పట్టణానికి ఆయువుపట్టు పెద్దచెరువు. దీని విస్తీర్ణం రెవెన్యూ శాఖ లెక్కల ప్రకారం 201 ఎకరాలు. ఈ చెరువు ఒక్కసారి నిండితే రెండేళ్ల వరకు నీటి కోసం ఇబ్బందులు ఉండవు. చెరువులో నీళ్లు ఉంటే పట్టణంలోని సగం భాగంలోని బావులు, బోర్లలో నీళ్లు ఉంటాయి. ఈ చెరువు కింద మొత్తం ఆయకట్టు 330 ఎకరాలు కాగా, దాదాపు 150 ఎకరాల వరకు ఇళ్ల స్థలాలుగా రూపాంతరం చెందడం, బైపాస్ రోడ్డు సైతం ఈ చెరువు ఆయకట్టులో నుంచే వెళ్లడంతో ప్రస్తుతం ఆయకట్టు దాదాపు 150 ఎకరాలు మాత్రమే ఉంది. ఎంతో ప్రాచీన చరిత్ర ఉన్న ఈ చెరువుకు నూజివీడు పట్టణానికి ఎగువున ఉన్న సిద్ధార్థనగర్ ప్రాంతంలోని కొండల నుంచి వరదనీరు, బిల్లు వాగు ద్వారా వచ్చి చెరువులోకి చేరడం ద్వారా ఇది నిండుతుంది. ఒక్క రోజులో 18.7 సెంటీమీటర్ల మేర వర్షం పడటంతో వచ్చిన వరదకు, ఎగువభాగంలో మూడు చెరువులు తెగి వచ్చిన వరదను పెద్ద చెరువు తట్టుకోలేకపోయింది. దీంతో చెరువు కట్టకు నాలుగు చోట్ల గండ్లు పడ్డాయి. ఈ గండ్లు ద్వారా వచ్చిన వరదనీరంతా బైపాస్ రోడ్డు వైపునకు మళ్లి అక్కడి నుంచి ఊటవాగు ద్వారా రామిలేరులోకి చేరి కొల్లేరులోకి చేరుతోంది.

చాట్రాయి: భారీ వర్షాలకు మండలంలోని తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకి వరద తగ్గుతోంది. సోమవారం సాయంత్రం 6 గంటలకు 4 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా, 3,839 క్యూసెక్కుల వరదను బయటకు పంపుతున్నట్లు తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు ఏఈ పరమానందం తెలిపారు.


మైలవరం మండలంలోని చంద్రగూడెం శివారు జంగాపల్లి వద్ద రహదారికి పడిన గండి


కిలేశపురంలో వరద నీరు రావడంతో ట్రాక్టర్‌పై బంధువుల ఇళ్లకు పయనమైన గ్రామస్తులు


ఫెర్రీ నుంచి పడవపై వచ్చిన గర్భిణిని తరలిస్తున్న దృశ్యం



జూపూడి వద్ద పెదలంక నుంచి బాధితులను మరపడవల్లో తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం


ఇబ్రహీంపట్నం గాజులపేట వద్ద ఇళ్లలోకి వరద నీరు చేరడంతో రోడ్డుపైకి చేరిన బాధితులు


జి.కొండూరు మండల పరిధి కవులూరు శివారులో వరద ముంపునకు గురైన పత్తి పైరు


జి.కొండూరు మండల పరిధి ఆత్కూరు గ్రామ శివారులో వరద ముంపులో ఉన్న వరిపైరు


నూజివీడు పెద్ద చెరువుకు పడిన గండి


కవులూరు శివారులో పోలవరం కుడి కాల్వకు పడిన భారీ గండి

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

తిరువూరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల అభ్యున్నతి కోసం పాటుపడి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా తిరువూరులోని పలు కూడళ్లలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురైన వర్గాలను ఆదరించి వారి సమస్యలు పరిష్కరించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. శాంతినగర్లో, బోయకాలనీలో, రాజుపేట చెక్‌పోస్టు వద్ద వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, పార్టీ నాయకులు రేగళ్ళ మోహనరెడ్డి, గత్తం నాగేశ్వరరావు, జాకీర్, శోభనాద్రి, అజీజ్, శ్రీనాథ్, ప్రకాష్‌రెడ్డి, సుందరకుమార్, పరసా శ్రీనివాసరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

నూజివీడు: అధికారంలో ఉంటే ప్రజలకు ఎంత మంచి చేయవచ్చో చేసి చూపించిన గొప్ప నాయకుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని ద్వారకా ఎస్టేట్‌లో వైఎస్ 15వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించిన గొప్ప నాయకుడని వైఎస్సార్ అని కొనియాడారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలోని రోగులకు సోమవారం పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. జనరల్ వార్డు, పీడియాట్రిక్ వార్డు, సర్జికల్ వార్డు, ఎమర్జెన్సీ, లేబర్ వార్డుల్లో ఉన్న రోగులకు వీటిని అందజేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


తిరువూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్వామిదాసు, నేతలు


నూజివీడులో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకట ప్రతాప్ అప్పారావు

చిరస్మరణీయుడు మహానేత వైఎస్సార్

మైలవరం: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు తెలిపారు. వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని మైలవరంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్‌హెచ్ కాంప్లెక్స్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక పాత ఆసుపత్రి కూడలిలోని వైఎస్, మాజీ మంత్రి చనుమోలు వెంకట్రావు, మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గర్నేపూడి వెంకట్రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాలా నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

ఎ.కొండూరు: మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, గొల్లమండల, కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు, కంభంపాడు, రేపూడి, కోడూరు, పోలిశెట్టిపాడు, జీళ్ళకుంట, మాధవరం, వల్లంపట్ల, గోపాలపురం, అట్ల ప్రగడ పలు గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. అయా గ్రామాల్లోని వైఎస్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు, పులిహోరా ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యులు భూక్య గనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నరెడ్ల వీరారెడ్డి, వైస్ ఎంపీపీలు జి. శివారెడ్డి, ఎస్ పద్మ, వజ్రాల బ్రహ్మానందరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాలం ఆంజనేయులు, టి. వెంకటేశ్వరరెడ్డి తదితరలు పాల్గొన్నారు.

గంపలగూడెం: మండలంలోని ఆయా గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. గంపలగూడెం, పెనుగొలను, తోటమూల, ఊటుకూరు, ఆర్లపాడు తదితర గ్రామాల్లో మహానేతకు ఘన నివాళులర్పించారు.

జి.కొండూరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు జి.కొండూరులో సోమవారం ఘనంగా జరిపారు. పులివాగు పక్కన, టమాటా మార్కెట్ వద్ద, జర్నలిస్ట్ కాలనీలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మండల అరుణ, పార్టీ గ్రామ కన్వీనర్ వేములకొండ విష్ణు, నాయకులు పజ్జూరు తిరుపతిరావు, పంగిడియ్య, కాంతయ్య, రాంబూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విస్సన్నపేట: గతంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరర్‌రెడ్డి అని గ్రామసర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి అన్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీటీసీ సభ్యుడు గద్దల మల్లయ్య అధ్యక్షతన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

ముసునూరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్రలో, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యులు డాక్టర్ వరికూటి ప్రతాప్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు రంగారావు ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతిని మండల వ్యాప్తంగా సోమవారం నిర్వహించి, పండ్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు.

కట్టలేరులో వరద ఉధృతి పరిశీలన



గంపలగూడెం: మండలంలోని తోటమూల- వినగడప నడుమ కట్టలేరులో వరద ఉధృతిని తిరువూరు ఆర్డీవో మాధవి సోమవారం పరిశీలించారు. వరద పూర్తిగా తగ్గే వరకు ఏటిపై రాకపోకలు నిర్వహించవద్దని తహసీల్దార్ రాజకుమారిని ఆదేశించారు. గోసవీడు రహదారిలో మెగిళ్ళవాగు వద్ద పరిస్థితి కూడా ఆమె పరిశించారు. పెద్దకొమిర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నిర్వహిస్తున్న పునరావాస కేంద్రంలో వసతుల గురించి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈవోపీఆర్డీ సునీల్‌ఆర్మ్‌స్ట్రాంగ్, ఆర్ఐ వీరభద్రం ,పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా!

జి.కొండూరు: వరద బాధిత గ్రామాలను ప్రభుత్వం గాలికొదిలేసిందనడానికి సజీవసాక్ష్యాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ప్రజలు ప్రాణాలు గాల్లో కలిసే వరకు ప్రభుత్వం స్పందించదా అని బాధిత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైలవరం మండల పరిధి చంద్రగూడెం శివారు జంగాలపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఘటన చూపరులను కలిచివేసింది. జంగాలపల్లి గ్రామానికి చెందిన షేక్ దావూద్ సాహెబ్ గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. అయితే ఆగస్టు 30 నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి గ్రామానికి వెళ్లే రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతి తగ్గి రెండు రోజులు కావస్తున్నా అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయలేదు. దీనితో తీవ్ర జ్వరంతో బాధపడుతున్న షేక్ దావూద్ సాహెబ్‌కి ఆరోగ్యం క్షీణించడంతో చేసేదిలేక కుటుంబ సభ్యులు బైకుపై తీసుకొని పంట పొలాల్లో నుంచి మైలవరం తీసుకొచ్చి ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. బైకుపై పంట పొలాల్లో కిందపడుతూ లేస్తూ షేక్ దావూద్ సాహేబ్‌ని తీసుకెళ్లిన దృశ్యం ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పుట్రేలలో పునరావాస కేంద్రం

విస్సన్నపేట: మండలంలోని పుట్రేల గ్రామంలో ఎస్సీ వాడలో తుఫాన్ ప్రభావంతో సమీపంలోని చెరువు నీరు ఇళ్లలోకి రావటంతో ఆయా కుటుంబాలకు స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ సోమవారం తెలిపారు. బాధితులకు ఆహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. సర్పంచ్ కారుమంచి స్వాతి, సంబంధిత అధికారులు పర్యవేక్షించారు.

క్లుప్తంగా

ప్రభుత్వం విఫలమైంది
–మాజీ మంత్రి జోగి రమేష్

ఇబ్రహీంపట్నం:వరద ప్రవాహం గురించి ప్రజలు అప్రమత్తం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో కృష్ణానది వరద ముంపు ప్రాంతాల్లో ఆయన సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇంతటి విపత్తుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత అన్ని విధాలుగా నష్టపోయిన వారికి ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని కోరారు. ఇకనైనా అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలను ముమ్మరం చేయాలని కోరారు.

వరద బాధితులకు భోజనం పంపిణీ

తిరువూరు: వర్షాలు, వరద కారణంగా పట్టణంలోని పల్లపు ప్రాంతాలు జలమయమై నిరాశ్రయులైన పేదలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం దుస్తులు, భోజన సదుపాయం కల్పించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆశ్రయం పొందిన కుటుంబాలకు తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ చేతుల మీదుగా వీటిని అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సభ్యులు నాగుబండి శ్యామ్‌సుందర్, చింతల వెంకటరెడ్డి, సంకురాత్రి జనార్ధనరావు, అడుసుమల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కొమ్మినేని రాజ్‌ఫఖన్నా, గంజా కృష్ణమోహన్, నాగుబండి ప్రకాశరావు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలే మేలు

తిరువూరు:వినాయక చవితి సందర్భంగా మట్టి ప్రతిమలను పూజించాలని తిరువూరు తహసీల్దారు కె.లక్ష్మి సూచించారు. కార్యాలయంలో సోమవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినాయక చవితికి మట్టి ప్రతిమల వినియోగం ఆవశ్యకత తెలుపుతూ రూపొందించిన కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన విగ్రహాలు నీటిలో కరగకపోవడంతో జలచరాలకు హాని చేకూరుస్తాయని తెలిపారు. వాటికి వేసిన రంగులు కూడా పర్యావరణానికి నష్టం చేకూరుస్తాయని తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్, జనవిజ్ఞాన వేదిక సభ్యులు హరికృష్ణ, రాంప్రదీప్, పాపారావు, సుధాకర్, రమేష్, వెంకటస్వామి పాల్గొన్నారు.

అనుమతి పొందాలి...

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ముందుగా అనుమతి తీసుకోవాలని పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు తెలిపారు. చవితి పందిళ్ల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తారని పేర్కొన్నారు. ఆన్‌లైన్లో రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్నవారికి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు అనుమతి ఇస్తామన్నారు.

పంటలకు సస్యరక్షణ చేపట్టాలి

తిరువూరు:భారీ వర్షాలకు నీట మునిగిన వరి, పత్తి చేలకు సస్యరక్షణ చర్యలతో నష్టాన్ని నివారించవచ్చని మండల వ్యవసాయాధికారి పద్మ రైతులకు సూచించారు. మండలంలోని కాకర్లలో వరి, పత్తి పొలాలను సోమవారం పరిశీలించిన ఆమె రైతులకు సూచనలిచ్చారు. నీట మునిగిన పొలాల్లో అధికంగా ఉన్న నీటిని బయటకు పోయే విధంగా చూడాలని, వరి పిలకదశలో ఉన్నందున ఎకరాకు అదనంగా 20 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేయాలని సూచించారు. వరి పైరులో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున వరద నీటిని తొలగించిన తర్వాత మళ్లీ నీరు పెట్టాలని, తెగులు ఉన్న పైర్లలో నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని తెలిపారు. వరిలో పాము పొడ తెగులు ఆశిస్తే నివారణకు లీటరు నీటికి 2 మిల్లీలీటర్ల హెక్సాకోనజోల్ 5శాతం వేయాలని పేర్కొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ పునరుద్ధరణ

జి.కొండూరు:మండల పరిధిలోని వెంకటాపురం వాగు ఉధృతికి ముంపునకు గురై ధ్వంసమైన కుంటముక్కల 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పునరుద్ధరించారు. సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. రెండు రోజులపాటు 200 మంది కార్మికులతో యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసినట్లు విద్యుత్ శాఖ ఏఈ సీహెచ్ రామ్మోహన్‌రావు వివరించారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లు స్వాధీనం

మైలవరం:అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌లను పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. రెడ్డిగూడెం మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు వాగుల్లోనికి కొట్టుకొచ్చిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌లను పట్టుకున్నారు. పెద్ద ఎత్తున వచ్చిన వరదలకు నాణ్యమైన ఇసుక వాగుల్లో మేటలు వేసింది. దీనిని గమనించిన కొంత మంది వ్యక్తులు ట్రాక్టర్‌లు ఏర్పాటు చేసి తరలిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం 9 ఇంజన్లు, 7 ట్రక్కులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి. మోహనరావు తెలిపారు.

వరద బాధితులకు అన్నదానం

ఇబ్రహీంపట్నం:లయన్స్ క్లబ్ ఆఫ్ కొండపల్లి ఇండస్ట్రియల్ పార్క్ ఆధ్వర్యంలో ఇన్‌కేమ్ ల్యాబ్స్ డైరెక్టర్ ఎ.సురేష్‌రెడ్డి ఆర్థిక సహకారంతో ట్రక్ టెర్మినల్ వరద సహాయక శిబిరంలో అన్నదానం నిర్వహించారు. తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు సూచనల మేరకు క్లబ్ తరపున 500 మందికి అన్నదానం చేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేగళ్ల రఘునాథరెడ్డి తెలిపారు. చైర్‌పర్సన్‌లు బి.కృష్ణారెడ్డి, చనుమోలు వెంకటేశ్వరరావు, ఎ.నాగిరెడ్డి, మురళీ, రాంబాబు, వీఆర్వో రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోటెత్తిన వరద

- వరదతో అస్తవ్యస్తమైన జనజీవనం
- జాతీయ రహదారికి చేరిన బాధితులు
- అధికారుల సహాయక చర్యలు శూన్యం
- పడవల్లో బాధితుల వద్ద నగదు వసూళ్లు
- సహాయక శిబిరాల్లో సదుపాయాలు నిల్


కవులూరులో పోలవరం కుడికాల్వకు కొనసాగుతున్న బుడమేరు వరద ప్రవాహం

ఇబ్రహీంపట్నం:కృష్ణానదికి వరద పోటెత్తడంతో నదీపరివాహక ప్రాంత గ్రామాలు నీటి ముంపునకు గురయ్యాయి. నదీ పరివాహక ప్రాంత గ్రామాలైన ఇబ్రహీంపట్నం, ఫెర్రీ, జూపూడి, కిలేశపురం, మూలపాడు, కొటికలపూడి, దాములూరు గ్రామాల్లోకి వరదనీరు వచ్చి చేరింది. అప్పటి నుంచి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడం ప్రారంభించారు. సోమవారం ఉదయానికి గ్రామాల్లోకి చేరిన వరద ప్రవాహం 65వ నెంబర్ జాతీయ రహదారిని సైతం దాటింది. హైవేకి ఇరువైపుల గ్రామాలు నీటిముంపునకు గురికావడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. అక్కడక్కడ ఖాళీగా ఉన్న జాతీయ రహదారిపైకి సామగ్రి తరలించి పాడిగేదలు సైతం రహదారిపైన కట్టేసుకున్నారు. గత 70 ఏళ్లలో రాని వరద ఇప్పుడు వచ్చిందని పెద్దలు చెబుతున్నారు. ఇబ్రహీంట్నం రింగ్ సెంటర్ వరకు వరదనీరు చేరడంతో ప్రజలు పడవలపై సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లారు. తాత్కాలిక టెంట్లు వేసుకుని కాలం వెల్లదీశారు. గతంలో ఎన్నడూ చూడనటువంటి వరద ప్రభావం మండలాన్ని చుట్టేసింది. వరద బీభత్సంతో జనజీవనం అతలాకుతలమైంది. ఇంత జరుగుతున్నా అధికారుల స్పందన అంతంతమాత్రంగా ఉందని బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫెర్రీ గ్రామం నీటిముంపునకు గురికావడంతో పట్టించునే నాథుడు లేకుండా పోయాడు. రోడ్లపై సుమారు 7 అడుగల మేర వరదనీరు ప్రవహించడంతో బయటవారు లోపలకు వెళ్లే పరిస్థితిలేదు. గ్రామంలో ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేదు. కనీసం ఆహారం, తాగునీరు అందించే అధికారులు కరువయ్యారు. లోతట్టు ప్రాంత ప్రజలను సహాయక శిబిరాలకు తరలించి చేతులు దులుపుకున్నారు.

సహాయక శిబిరాల్లో సదుపాయాలు నిల్...

ఫెర్రీ, పుష్కరనగర్, ఇసుకరేవు, ఆంజనేయకాలనీ తదితర గ్రామాల నుంచి వరద బాధితులను సహాయక శిబిరాలకు తరలించారు. శిబిరాల్లో సమయానికి టిఫిన్, భోజనం అందుబాటులో లేక ఇబ్బందులు పడ్డారు. అధికారుల తీరుపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చినలంక, పెదలంక గ్రామాల ప్రజలను సమయానికి శిబిరాలకు చేర్చకపోవడంతో ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ గడిపారు. గుంటూరు జిల్లా నుంచి ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది కొందరిని హెలికాప్టర్, మరి కొందరిని మరపడవల ద్వారా సహాయక శిబిరాలకు చేర్చారు. ట్రక్ టెర్మినల్ శిబిరంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది.

బుడమేరు చరిత్రలో చీకటి అధ్యాయం

జి.కొండూరు:రెండురోజులపాటు కురిసిన వర్షానికి బుడమేరు చరిత్రలో మునుపెన్నడూ చూడని వరద ప్రవాహంతో జనజీవనం స్తంభించిపోయింది. ఆగస్టు 30, 31వ తేదీల్లో కురిసిన భారీ వర్షానికి తిరువూరు, ఎ.కొండూరు మండలాల నుంచి కోతులవాగు, జి.కొండూరు నుంచి పులివాగు వరద ప్రవాహం వచ్చి బుడమేరులో కలవడంతో బుడమేరు సముద్రాన్ని తలపించింది. ఆగస్టు 31వ తేదీన మధ్యాహ్నం సమయానికి అన్ని వాగులు, వంకలు పొంగి జి.కొండూరు మండల పరిధి కవులూరు బుడమేరు హెడ్ రెగ్యులేటర్ వరకు 30 వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు వచ్చి చేరడంతో అధికారులు హెడ్ రెగ్యులేటర్ 11 లాకులను ఎత్తివేశారు. హెడ్ రెగ్యులేటర్‌కు పై భాగంలో 40 కిలోమీటర్ల మేర ఉన్న ఈ బుడమేరు నుంచి వచ్చే ప్రవాహం పోలవరం కుడికాల్వకు సైతం 10 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం మళ్లింది. ఈ హెడ్ రెగ్యులేటర్ లాకులు ఎత్తిన తర్వాత దిగువ భాగంలో ఎనికేపాడు వరకు ఉన్న 36 కిలోమీటర్ల బుడమేరు ఆక్రమణల చెరలో ఉండడంతో వరద ప్రవాహం వెళ్లేందుకు వీలులేక విజయవాడరూరల్ మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాలో జలమయమయ్యాయి.

30కి పైగా చెరువులకు గండ్లు...

ఒక పక్కన బుడమేరు వరద ప్రవాహంతో ఉప్పెనలా వస్తుంటే ఆగస్టు 31న శనివారం రాత్రి సమయంలో జి.కొండూరు మండల పరిధి వెల్లటూరు, చిన్ననందిగామ, కుంటముక్కల చెరువులతో పాటు మైలవరం, ఎ కొండూరు, తిరువూరు మండలాల పరిధిలో 30కి పైగా చెరువులకు గండ్లు పడి వరద ప్రవాహం ఉధృతి మరింత పెరిగింది. ఈ వరద ఎక్కువ కావడంతో బుడమేరుకు పలు చోట్లు గండ్లు పడడంతో పాటు పోలవరం కుడి కాల్వకు కవులూరు శివారులో భారీగా గండి పడి కృష్ణానదిలో కలవాల్సిన వరదనీరు విజయవాడరూరల్ మండల పరిధిలోని లోతట్టు ప్రాంతాల మీదకు వెళ్లింది.

> **పడవలతో బాధితుల నిలువు దోపిడి....**
>
> ఫెర్రీ ప్రాంతం పూర్తిగా నీటిముంపునకు గురికావడంతో బయటకు వచ్చేందుకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. అధికారులు పడవలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేట్ వ్యక్తులు అందినకాడికి దోచుకున్నారు. ఒక వ్యక్తిని రింగ్ సెంటర్‌కు తీసుకొచ్చిన, ఫెర్రీకి తరలించిన రూ.1000 నుంచి రూ.5వేలు వరకు ముక్కుపిండి వసూలు చేశారు. బాధితుల అవసరాన్ని డిమాండ్‌గా చేసుకుని నగదు దోచుకున్నారు. ప్రభుత్వం ద్వారా ఉచిత పడవల ఏర్పాటు చేయకపోవడంతో బాధితులతో పాటు సీఐటీయూ నేతలు ఎం.మహేష్, ఏ.విఠల్, బాషా తదితరులు ఆందోళన చేశారు. బాధితులను ఉచిత పడవల్లో తరలించాలని డిమాండ్ చేశారు.

ఊహించని పెను విధ్వంసం

బుడమేరు, పులివాగుతో పాటు పలు వాగుల నుంచి వచ్చిన వరద ప్రవాహం మైలవరం నియోజకవర్గంలో పెను విధ్వంసమే సృష్టించింది. రహదారులు, ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు దెబ్బతినగా చెరువులకు గండ్లు పడి నీరు మొత్తం దిగువకు వెళ్లిపోయింది. మైలవరం , జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లో పలు చోట్లు రోడ్లు పూర్తిగా దెబ్బతిని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలు నిత్యవసరాలకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆగస్టు 30న మొదలైన వర్షం 31 వరకు రెండు రోజులు ఎడతెరిపిలేకుండా కురవడంతో పాటు వరద ప్రవాహం ఆదివారం వరకు కూడా కొనసాగుతుండడడంతో నియోజకవర్గ ప్రజలకు విజయవాడతో సంబంధాలు తెగిపోయాయి. రాకపోకలకు వీలు లేకపోవడంతో ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు, కూరగాయలు కొరత ఏర్పడి నరకయాతన అనుభవిస్తున్నారు. వరద ప్రభావానికి వరి, పత్తి, కూరగాయ పంటలు, ఉద్యానవన పంటలు నీట మునిగి తీవ్రంగా దెబ్బతినిపోయాయి. మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలో వరి 15 వేల ఎకరాలు, పత్తి 20 వేల ఎకరాలకు పైగా నీట మునిగి నష్టపోయినట్లు తెలుస్తుంది. ఇంకా పలుచోట్లు వరిపైరు నీటి మంపులోనే ఉండడంతో రైతులు ఆశలు వదిలేసుకున్నారు.

నూజివీడు: నూజివీడు పట్టణానికి ఆయువుపట్టు పెద్దచెరువు. దీని విస్తీర్ణం రెవెన్యూ శాఖ లెక్కల ప్రకారం 201 ఎకరాలు. ఈ చెరువు ఒక్కసారి నిండితే రెండేళ్ల వరకు నీటి కోసం ఇబ్బందులు ఉండవు. చెరువులో నీళ్లు ఉంటే పట్టణంలోని సగం భాగంలోని బావులు, బోర్లలో నీళ్లు ఉంటాయి. ఈ చెరువు కింద మొత్తం ఆయకట్టు 330 ఎకరాలు కాగా, దాదాపు 150 ఎకరాల వరకు ఇళ్ల స్థలాలుగా రూపాంతరం చెందడం, బైపాస్ రోడ్డు సైతం ఈ చెరువు ఆయకట్టులో నుంచే వెళ్లడంతో ప్రస్తుతం ఆయకట్టు దాదాపు 150 ఎకరాలు మాత్రమే ఉంది. ఎంతో ప్రాచీన చరిత్ర ఉన్న ఈ చెరువుకు నూజివీడు పట్టణానికి ఎగువన ఉన్న సిద్ధార్థనగర్ ప్రాంతంలోని కొండల నుంచి వరదనీరు, బిల్లు వాగు ద్వారా వచ్చి చెరువులోకి చేరడం ద్వారా ఇది నిండుతుంది. ఒక్క రోజులో 18.7 సెంటీమీటర్ల మేర వర్షం పడటంతో వచ్చిన వరదకు, ఎగువభాగంలో మూడు చెరువులు తెగి వచ్చిన వరదను పెద్ద చెరువు తట్టుకోలేకపోయింది. దీంతో చెరువు కట్టకు నాలుగు చోట్ల గండ్లు పడ్డాయి. ఈ గండ్ల ద్వారా వచ్చిన వరదనీరంతా బైపాస్ రోడ్డు వైపునకు మళ్లి అక్కడి నుంచి ఊటవాగు ద్వారా రామిలేరులోకి చేరి కొల్లేరులోకి చేరుతోంది.


చాట్రాయి: భారీ వర్షాలకు మండలంలోని తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకి వరద తగ్గుతోంది. సోమవారం సాయంత్రం 6 గంటలకు 4 వేల క్యూసెక్కుల వరద వస్తుండగా, 3,839 క్యూసెక్కుల వరదను బయటకు పంపుతున్నట్లు తమ్మిలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు ఏఈ పరమానందం తెలిపారు.


మైలవరం మండలంలోని చంద్రగూడెం శివారు జంగాపల్లి వద్ద రహదారికి పడిన గండి


కిలేశపురంలో వరద నీరు రావడంతో ట్రాక్టర్‌పై బంధువుల ఇళ్లకు పయనమైన గ్రామస్తులు


ఫెర్రీ నుంచి పడవపై వచ్చిన గర్భిణిని తరలిస్తున్న దృశ్యం


జూపూడి వద్ద పెదలంక నుంచి బాధితులను మరపడవల్లో తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందం


కవులూరు శివారులో పోలవరం కుడి కాల్వకు పడిన భారీ గండి


ఇబ్రహీంపట్నం గాజులపేట వద్ద ఇళ్లలోకి వరద నీరు చేరడంతో రోడ్డుపైకి చేరిన బాధితులు


జి.కొండూరు మండల పరిధి కవులూరు శివారులో వరద ముంపునకు గురైన పత్తి పైరు


జి.కొండూరు మండల పరిధి ఆత్కూరు గ్రామ శివారులో వరద ముంపులో ఉన్న వరిపైరు


నూజివీడు పెద్ద చెరువుకు పడిన గండి

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్సార్

తిరువూరు:మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి పేదల అభ్యున్నతి కోసం పాటుపడి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాసు అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్థంతి సందర్భంగా తిరువూరులోని పలు కూడళ్లలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వామిదాసు మాట్లాడుతూ నిర్లక్ష్యానికి గురైన వర్గాలను ఆదరించి వారి సమస్యలు పరిష్కరించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని కొనియాడారు. శాంతినగర్లో, బోయకాలనీలో, రాజుపేట చెక్‌పోస్టు వద్ద వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ గత్తం కస్తూరిబాయి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు చలమాల సత్యనారాయణ, పార్టీ నాయకులు రేగళ్ళ మోహనరెడ్డి, గత్తం నాగేశ్వరరావు, జాకీర్, శోభనాద్రి, అజీజ్, శ్రీనాథ్, ప్రకాష్‌రెడ్డి, సుందరకుమార్, పరసా శ్రీనివాసరావు, రవి తదితరులు పాల్గొన్నారు.


తిరువూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్వామిదాసు, నేతలు


నూజివీడులో వైఎస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: అధికారంలో ఉంటే ప్రజలకు ఎంత మంచి చేయవచ్చో చేసి చూపించిన గొప్ప నాయకుడు మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణంలోని ద్వారకా ఎస్టేట్‌లో వైఎస్ 15వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని చేసి చూపించిన గొప్ప నాయకుడని వైఎస్సార్ అని కొనియాడారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలోని రోగులకు సోమవారం పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. జనరల్ వార్డు, పీడియాట్రిక్ వార్డు, సర్జికల్ వార్డు, ఎమర్జెన్సీ, లేబర్ వార్డుల్లో ఉన్న రోగులకు వీటిని అందజేశారు. వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు శీలం రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు మహానేత వైఎస్సార్

మైలవరం:మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిరస్మరణీయుడని వైఎస్సార్ సీపీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి సర్నాల తిరుపతిరావు తెలిపారు. వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని మైలవరంలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్‌హెచ్ కాంప్లెక్స్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా స్థానిక పాత ఆసుపత్రి కూడలిలోని వైఎస్, మాజీ మంత్రి చనుమోలు వెంకట్రావు, మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీల విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గర్నేపూడి వెంకట్రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాలా నారాయణరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పామర్తి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

> **మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి**
>
> **ఎ.కొండూరు:**మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, గొల్లమండల, కృష్ణారావుపాలెం, ఎ.కొండూరు, కంభంపాడు, రేపూడి, కోడూరు, పోలిశెట్టిపాడు, జీళ్ళకుంట, మాధవరం, వల్లంపట్ల, గోపాలపురం, అట్ల ప్రగడ పలు గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతిని వైఎస్సార్ సీపీ నాయకులు సోమవారం నిర్వహించారు. అయా గ్రామాల్లోని వైఎస్ విగ్రహాలు, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వీట్లు, పులిహోరా ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ కాలసాని నాగలక్ష్మీ, జెడ్పీటీసీ సభ్యులు భూక్య గనియా, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు నరెడ్ల వీరారెడ్డి, వైస్ ఎంపీపీలు జి. శివారెడ్డి, ఎస్ పద్మ, వజ్రాల బ్రహ్మానందరెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాలం ఆంజనేయులు, టి. వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం: మండలంలోని ఆయా గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. గంపలగూడెం, పెనుగొలను, తోటమూల, ఊటుకూరు, ఆర్లపాడు తదితర గ్రామాల్లో మహానేతకు ఘన నివాళులర్పించారు.

జి.కొండూరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ నాయకులు జి.కొండూరులో సోమవారం ఘనంగా జరిపారు. పులివాగు పక్కన, టమాటా మార్కెట్ వద్ద, జర్నలిస్ట్ కాలనీలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ మండల అరుణ, పార్టీ గ్రామ కన్వీనర్ వేములకొండ విష్ణు, నాయకులు పజ్జూరు తిరుపతిరావు, పంగిడియ్య, కాంతయ్య, రాంబూపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విస్సన్నపేట:గతంలో ఏ ముఖ్యమంత్రి అందించని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేదల గుండెల్లో సుస్థిరస్థానం సంపాదించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరర్‌రెడ్డి అని గ్రామసర్పంచ్ సాధుపాటి నాగమల్లేశ్వరి అన్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఎంపీటీసీ సభ్యుడు గద్దల మల్లయ్య అధ్యక్షతన వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

మునునూరు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చరిత్రలో, జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ సభ్యులు డాక్టర్ వరికూటి ప్రతాప్ అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నాగవల్లేశ్వరరావు, యూత్ అధ్యక్షుడు రంగారావు ఆధ్వర్యంలో మహానేత వైఎస్సార్ 15వ వర్ధంతిని మండల వ్యాప్తంగా సోమవారం నిర్వహించి, పండ్లు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు.

కట్టెలేరులో వరద ఉధృతి పరిశీలన

గంపలగూడెం: మండలంలోని తోటమూల– వినగడప నడుమ కట్టెలేరులో వరద ఉధృతిని తిరువూరు ఆర్డీవో మాధవి సోమవారం పరిశీలించారు. వరద పూర్తిగా తగ్గే వరకు ఏటిపై రాకపోకలు నిర్వహించవద్దని తహసీల్దార్ రాజకుమారిని ఆదేశించారు. గోసవీడు రహదారిలో మెగిళ్ళవాగు వద్ద పరిస్థితి కూడా ఆమె పరిశించారు. పెద్దకొమిర సాంఘిక సంక్షేమ వసతి గృహంలో నిర్వహిస్తున్న పునరావాస కేంద్రంలో వసతుల గురించి ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. ఈవోపీఆర్డీ సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఆర్ఐ వీరభద్రం ,పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా!

జి.కొండూరు:వరద బాధిత గ్రామాలను ప్రభుత్వం గాలికొదిలేసిందనడానికి సజీవసాక్ష్యాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తున్నాయి. ప్రజలు ప్రాణాలు గాల్లో కలిసే వరకు ప్రభుత్వం స్పందించదా అని బాధిత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైలవరం మండల పరిధి చంద్రగూడెం శివారు జంగాలపల్లి గ్రామంలో సోమవారం జరిగిన ఘటన చూపరులను కలిచివేసింది. జంగాలపల్లి గ్రామానికి చెందిన షేక్ దావూద్ సాహెబ్ గత కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. అయితే ఆగస్టు 30 నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి గ్రామానికి వెళ్లే రహదారి కొట్టుకుపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతి తగ్గి రెండు రోజులు కావస్తున్నా అధికారులు ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయలేదు. దీనితో తీవ్ర జ్వరంతో బాధపడుతున్న షేక్ దావూద్ సాహెబ్‌కి ఆరోగ్యం క్షీణించడంతో చేసేదిలేక కుటుంబ సభ్యులు బైకుపై తీసుకొని పంట పొలాల్లో నుంచి మైలవరం తీసుకొచ్చి ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. బైకుపై పంట పొలాల్లో కిందపడుతూ లేస్తూ షేక్ దావూద్ సాహెబ్‌ని తీసుకెళ్లిన దృశ్యం ప్రతి ఒక్కరినీ కలిచివేసింది. వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పుట్రేలలో పునరావాస కేంద్రం

విస్సన్నపేట: మండలంలోని పుట్రేల గ్రామంలో ఎస్సీ వాడలో తుఫాన్ ప్రభావంతో సమీపంలోని చెరువు నీరు ఇళ్లలోకి రావటంతో ఆయా కుటుంబాలకు స్థానిక ఎంపీయూపీ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ ఎస్.వెంకటరమణ సోమవారం తెలిపారు. బాధితులకు ఆహారం అందిస్తున్నామని పేర్కొన్నారు. సర్పంచ్ కారుమంచి స్వాతి, సంబంధిత అధికారులు పర్యవేక్షించారు.